Registered No. HSE/49. [Price : Rs.**2-00** Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 12] AMARAVATI, WEDNESDAY, 4th MARCH, 2026.**

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 4th March, 2026.

## L. A. Bill No. 12 of 2026

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH FIRE SERVICE ACT, 1999.**

Be it enacted by the Legislative of the State of Andhra Pradesh in the Seventy-Seventh Year of the Republic of India as follows:-

Short Title and commencement.

**1.** (1) This Act may be called the Andhra Pradesh Fire Service (Amendment). Act, 2026.

(2) It shall be deemed to have come into force with effect from the 1st December, 2025.

Amendment of section 2.

Act No. 15 of 1999.

**2.** In the Andhra Pradesh Fire Service Act, 1999 (herein after referred to as the Principal Act), in section 2,-

(i) for clause (a), the following shall be substituted, namely,-

"(a) "Building" shall have the same meaning assigned to it in "the Andhra Pradesh Building Rules, 2017" as amended from time to time.".

(ii) after clause (b), the following shall be inserted, namely,-

"(b-1) "Building Fire Safety Supervisor" means the person appointed under section 21-A of Chapter-III by the owner or occupier of certain premises and buildings as specified in this behalf to ensure fire prevention and fire safety measures installed in such premises and buildings;

Central Act No. 30 of 1934.
Central Act No. 4 of 1884.

(b-2): "Bye laws" means Fire Safety Regulations or Norms or Guidelines made under National Building Code of India, the Andhra Pradesh Building Rules, 2017, Oil Industry Safety Directorate Guidelines, the Petroleum Act, 1934 and Rules, the Explosive Act, 1884 and Rules and International Standards relating to fire prevention, or any relevant guidelines issued by the State Government or local Authority as amended from time to time.".

(iii) after clause (c), the following shall be inserted, namely,-

"(c-1): "Director of Fire Services" means an officer appointed to assist the Director General in technical, administrative and other departmental matters relating to the functioning and implementation of fire services.".

(iv) after clause (d), the following shall be inserted, namely,-

"(d-1) "Fire Prevention and Life Safety Measures" means such measures as are necessary in accordance with the National Building Code of India for the containment, control, and extinguishing of fire and for ensuring the safety of life and property in case of fire and as may be prescribed in the Rules made in this behalf.".

(v) for clause (h), the following shall be substituted, namely,—

"(h) "High-rise building" means a building as defined in the Andhra Pradesh Building Rules, 2017 as amended from time to time subject to the compliance of Fire Prevention and Life Safety Measures",

(vi) after clause (o), the following clause shall be inserted, namely,-

"(o-1) ''Qualified agency" means a person or an association of persons having technical specialization in the field of Fire/Civil/Mechanical Engineering/ Technology, Industrial Safety, Disaster Management or Chemical Science from a recognized University and having sufficient domain knowledge and accomplishments in the field of Fire Safety".

**3.** In the Principal Act, after the section 3, the following shall be added, namely,- Insertion of new section 3-A.

"3-A. In order to assist in any disaster, other than resulting due to fire, all Fire Services shall be considered as Emergency Services.

Provided that, in case where the emergency service is not related only to fire, the decisions and directions of the authority in charge of the Member of Service shall prevail".

**4.** In the Principal Act, after section **5,** the following shall be added, namely,- Insertion of new section 5-A.

"5-A. Powers, Duties and Functions of the Director General of State Disaster Response and Fire Services : -

(a) The Director General of State Disaster Response and Fire Services Department shall be subject to the superintendence and control of the State Government, direct and regulate all matters of Fire safety and Fire Prevention, Disaster Response, Firefighting and Rescue equipment, Machinery and appliances, training, observation of persons, events of mutual relations, distribution of duties, study of laws, orders and modes of proceedings and all matters of executive detail or the fulfillment of duties and maintenance of discipline of members of Service and employees of the Andhra Pradesh State Disaster Response and Fire Services Department under him.

(b) Without prejudice to the provisions of clause (a) the Director General of State Disaster Response and Fire Services Department shall function as Head of the Department and shall,-

(i) frame the policies in relation to the development of State Disaster Response and Fire Services and Fire Preventive and Life Safety Measures and, on approval by the State

Government, take steps to implement the same.

(ii) prepare and submit plans and proposals to the State Government with regard to the periodical review of fire and rescue equipment, fire property and fire and rescue manpower for effective functioning of Fire Services.

Substitution of section 13.

**5.** In the Principal Act, for section 13, the following shall be substituted, namely,-

**"13.** (1) Issue of Provisional Fire No Objection Certificate:- Any person or entity proposing to construct a building mentioned below (as classified in National Building Code of India) shall apply for a Provisional Fire No Objection Certificate along with such fee as may be prescribed:

(a) All High rise Buildings as defined under clause (h) of section 2;

(b) All Educational, Institutional, Assembly, Industrial and Hazardous buildings;

(c) Special buildings of Business, Mercantile, Storage, Residential other than Apartment Buildings and Mixed occupancies having floor built up area more than 500 square meter on any one or more floors;

(d) Buildings, having area more than 300 square meter of incidental assembly occupancy on any floor;

(e) Buildings of all occupancies with two basements or more, or with one basement of area more than 500 square meter;

(f) Special requests made by the Owner/ Occupier/Government agencies of the Occupancies other than the above clauses (a) to (e).

(2) The Director General or any member of the service duly authorized by Government in this behalf, shall within **Twenty One (21) days** of receipt of such application, scrutiny by the members of service about

prescribed Fire Prevention and Life Safety measures as stipulated in the National Building Code of India, as amended from time to time or relevant National/ International Code of Practices, and ensuring heights and setbacks as per Andhra Pradesh Building Rules as amended from time to time shall issue a Provisional Fire No Objection Certificate with such conditions as may be considered necessary and if any shortfall, return the same for reasons to be recorded in writing.

(3) Issue of Fire Safety Certificate: After completion of construction and ensuing of Fire safety installations in compliance with the Provisional Fire No Objection Certificate issued under the provisions of sub-section(l), the builder/occupier shall apply for Fire Safety Certificate along with such fee as may be prescribed from the Director General or any member of the service duly authorized by Government on this behalf, shall within **Thirty (30) days** of receipt of such application, scrutiny, inspection by the member of service and issue Fire Safety Certificate.

(4) Issue of Renewal of Fire Safety Certificate: - The Fire Safety Certificate issued under sub-section (3) shall be renewed periodically as notified by the government along with such fee as may be prescribed from time to time.

(5) The authority or officer competent to grant building permission prior to construction and to issue a Building Occupancy Certificate after construction, under the relevant law for the time being in force, shall not accord such approval unless a **Provisional Fire No Objection Certificate** issued under sub-section (2) and a **Fire Safety Certificate** issued under sub-section (3), respectively, are produced, wherever such certificates are required,

(6) The Government may, by notification in the Official Gazette, prescribe suitable Fire Prevention and Life Safety measures in respect of buildings or parts thereof whose construction was

completed on or before the date on which this Act comes into force, or which were under construction on that date.

(7) Any person violating the conditions of Provisional Fire No Objection Certificate and Fire Safety Certificate shall be liable to be proceeded against under the provisions of this Act.

Omission of sections 16, 17 & 18.

**6.** In the Principal Act, sections 16, 17 and 18, shall be omitted.

Substitution of section 19.

**7.** In the Principal Act, for section 19, the following shall be substituted, namely,-

"19.(1) Without prejudice to the provisions of National Building Codes of India, Building Bye-laws, any other law or Bye-Law, the owner or the occupier, who are either individually or jointly responsible, of a building as classified by regulations or part thereof, shall provide fire prevention and life safety measures therein:

Provided that the owner or the occupier, as the case may be, shall,-

(i) provide minimum fire-fighting and life safety installations as provided in section 2 (b2).

(ii) maintain the fire prevention and life safety measures in operational condition at all times, in accordance with section 2 (b2).

(2) Notwithstanding anything contained in any law for the time being in force, no authority empowered to issue the building occupancy certificate, shall issue the same, unless it is satisfied that the owner or the occupier, either individually or jointly, has complied with the provision as given in sub- section (1),

(3) No person other than the Qualified agencies, as specified in the rule made under this Act, shall carry out the work of providing fire prevention and life safety measures or performing such other related fire protection activities required to be carried out in any place or building or part thereof. In case the certificate submitted by a qualified agency is found to be false / incorrect, the Director General of State Disaster Response and Fire Services or the officer

authorized by him, shall take action to cancel their Certificate and initiate criminal prosecution against the concerned as-per law in force.

**8.** In the principal Act, after section 21, the following section shall be added, namely,- Insertion of new section 21 - A.

**"21-A.** Appointment and Functions of Building Fire Safety Supervisor:

To ensure effective fire prevention and life safety measures for buildings or premises and maintenance of Fire Prevention and Life safety measures in the buildings or premises as may be specified by an order by the Government in this behalf, every owner and occupier or occupiers individually or jointly shall appoint a Building Fire Safety Supervisor, having such qualifications as may be prescribed by the Government from time to time.".

**9.** In the Principal Act, for section 26, the following shall be substituted, namely,- Substitution of section 26.

**"26.** Penalty for violation of duty etc.,:

Notwithstanding any action which may be taken under the provisions of this Act, any member of Service who,-

(1) is found to be guilty of any violation of duty or willful breach of any provision of this Act or any rule or order made there under; or

(2) is found to be guilty of cowardice; or

(3) withdraws or abstains from the duties of his office without permission or without having given previous notice for fifteen (15) days or more; or

(4) being absent on leave fails without reasonable cause to report himself for duty on expiration of such leave; or

(5) accepts any other employment or office or engages himself in business in contravention of the provision of the Andhra Pradesh

Civil Services (Conduct) Rules, 1964 shall be punishable with imprisonment which may extend to three (3) months or with fine which may extend to an amount not exceeding three (3) months pay of such member, or with both".

Amendment of section 27.

**10.** In the Principal Act, in section 27, for the words "five hundred" the words "ten thousand" shall be substituted.

Amendment of section 28.

**11.** In the Principal Act, in section 28, for the words "five hundred" the words "ten thousand" shall be substituted.

Amendment of section 29.

**12.** In the Principal Act, in section 29, for the words "five hundred" the words "ten thousand" shall be substituted.

Amendment of section 31.

**13.** In the Principal Act, In section 31, in the proviso, for the words "one hundred rupees per day" the words "one thousand rupees per day" shall be substituted.

Insertion of new section 37 - A.

**14.** In the Principal Act, after section 37, the following shall be inserted, namely,-

"37-A; Declaration of State Disaster Response and Fire Services as Technical Service:

Without Prejudice to the provisions of any other law on the subject for the time being in force, the State Government may, by notification in the Official Gazette, declare the State Disaster Response and Fire Services as Technical Services.".

Substitution of certain expressions by certain other expressions.

**15.** In the Principal Act, wherever the words "license/ license" occurs, the words "Fire Safety Certificate" shall be substituted.

Repeal and savings.

Ordinance No. 9 of 2025.

**16.** (1) The Andhra Pradesh Fire Service (Amendment) Ordinance, 2025 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The existing Andhra Pradesh Fire Services Act, 1999 has been in force for over 26 years. Over this period, significant changes have taken place in the roles, responsibilities, and legitimate duties of fire service officials, both operationally and administratively. Furthermore, due to rapid urbanisation and the adoption of modern technologies, an amendment to the Act has become essential.

Currently, the Act does not provide a provision for the issuance of fire safety certificates. As per the MODEL BILL TO PROVIDE FOR MAINTENANCE OF A FIRE & EMERGENCY SERVICE-2019 FOR THE STATE” of Ministry of Home Affairs, Govt, of India fire safety certificates are issued across the country in place of No Objection Certificates (NOC) or licenses. To bring uniformity and alignment with national standards, the term “fire safety certificate” is now proposed to replace the existing terminology i.e., No Objection Certificates (NOC) or licenses.

The existing Act was based on the MODEL BILL TO PROVIDE FOR MAINTENANCE OF A FIRE & EMERGENCY SERVICE-1958 FOR THE STATE’” of MHA, Govt, of India, issued by the Government of India. However, the Government of India has since issued a revised MODEL BILL TO PROVIDE FOR MAINTENANCE OF A FIRE & EMERGENCY SERVICE-2019 FOR THE STATE”’ of Ministry of Home Affairs, Government of India, which recommends that states adopt legislation in line with the new model, adjusted to their specific needs and circumstances. The Government of India has been actively following up with States regarding the status of adoption, with the aim of promoting reforms and providing assistance to States for implementation.

The Andhra Pradesh continues to be recognized as one of India’s top-performing States in Ease of Doing Business (EoDB). Currently, a new initiative Speed of Doing Business (SoDB) is being promoted as part of ongoing reforms. To align with this, the proposed amendment to the Act seeks to streamline processes, ensure timely service delivery, and reduce ambiguity through user- friendly provisions.

The penalties prescribed under the existing Act are outdated and nominal, remaining unchanged for over 25 years. Such leniency may lead to non-compliance and undermine public safety. Considering inflation and rising costs, there is a need to enhance penalties in line with the MODEL BILL TO PROVIDE FOR MAINTENANCE OF A FIRE & EMERGENCY SERVICE-2019 FOR THE STATE'" of MHA, Govt, of India to act as a deterrent and ensure stricter compliance.

The definition of high-rise buildings varies between the National Building Code (NBC) and local laws, leading to confusion between departments. To eliminate this inconsistency, the definition provided in the local municipal law will be adopted. Additionally, with rising land costs, urban development is moving from horizontal to vertical structures. As such, there is a need to redefine high-rise buildings and update associated safety mechanisms to meet the demands of rapid urbanization and industrialization.

With the construction of high-rise and super high-rise buildings in the capital city of Amaravati, modern and advanced firefighting technologies must be implemented to ensure structural safety. The current Act focuses on conventional firefighting methods, and an upgrade is necessary to accommodate evolving technologies. Furthermore, the National Building Code (NBC) 2005 has been revised to National Building Code (NBC) 2016, and National Building Code (NBC) 2025 is currently under development to address contemporary challenges in fire prevention and firefighting. Since building and fire safety standards evolve approximately every ten years, it is necessary to update the Act after 26 years to adopt these advanced measures.

And whereas, to ensure safety at all times and protect lives and property, the appointment of a Fire Safety Supervisor is proposed, in accordance with the Model Fire Force Bill. This role will ensure both maintenance and quality control of fire safety installations, thereby reducing potential losses of life and property.

In view of the above, it is essential to amend the Andhra Pradesh Fire Service Act, 1999 to address the current conditions and evolving requirements of the State.

Accordingly, the Government have decided to amend the Andhra

Pradesh Fire Services Act, 1999 suitably.

The Legislature of the State was not then in session and having been prorogued and it has been decided to give effect to the above provisions immediately, the Governor has promulgated the Andhra Pradesh Fire Service (Amendment) Ordinance, 2025 on the 28th November, 2025 and the same has been published in Telugu and English in Part IV-B, extraordinary of the Andhra Pradesh Gazette, dated 1st December, 2025 (Andhra Pradesh Ordinance No.9 of 2026).

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**ANITHA VANGALAPUDI**
**MINISTER FOR HOME AFFAIRS AND DISASTER MANAGEMENT**

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 2 (iv), 5 (1), (3), (4), (6), 7 (3), 8 and 14 of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act,

All such the notifications issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**ANITHA VANGALAPUDI**

**MINISTER FOR HOME AFFAIRS AND DISASTER MANAGEMENT**

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Fire Service (Amendment) Bill, 2026, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India,

**ANITHA VANGALAPUDI**
**MINISTER FOR HOME AFFAIRS AND DISASTER MANAGEMENT**

**PRASANNA KUMAR SURYADEVARA**
Secretary-General to Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2026, మార్చి నెల, 4వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2026లోని 12వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా చట్టము, 1999ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఏడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా (సవరణ) చట్టము, 2026 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2025, డిసెంబరు 1నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా చట్టము, 1999 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1999లోని 15వ చట్టము.

(i) ఖండము (ఎ)కు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(ఎ) "భవనము" అనగా ఆయా సమయములందు సవరించబడిన విధంగా ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ నియమాలు, 2017లో దానికి ఒసగబడిన అదే అర్థాన్ని కలిగి ఉండవలెను.".

(ii) ఖండము (బి) తరువాత, ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(బి-1) "భవన అగ్నిప్రమాద భద్రత సూపర్‌వైజర్" అనగా కొన్ని ప్రాంగణాలు మరియు భవనాల యజమాని లేదా నివాసితునిచే అట్టి ప్రాంగణాలు మరియు భవనాలలో ఏర్పాటు చేయబడిన అగ్నిప్రమాద నివారణ మరియు అగ్నిప్రమాద భద్రతా చర్యలను కల్పించడానికి అధ్యాయము-IIIలోని 21-ఏ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన వ్యక్తి అని అర్థము;

(బి-2): "బైలాస్" అనగా భారత జాతీయ భవన నిర్మాణ సంహిత, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ నియమములు, 2017, చమురు పరిశ్రమ భద్రతా డైరెక్టరేట్ మార్గదర్శకాలు, పెట్రోలియం చట్టము, 1934 మరియు నియమములు, విస్ఫోటక చట్టము, 1884 మరియు నియమములు మరియు అగ్నిప్రమాద నివారణకు సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలు లేదా ఆయా సమయములందు సవరించబడిన విధంగా రాష్ట్ర ప్రభుత్వము లేదా స్థానిక ప్రాధికార సంస్థ జారీచేసిన సంబంధిత ఏవేని మార్గదర్శకాల క్రింద తయారుచేయబడిన అగ్నిప్రమాద భద్రత నిబంధనలు లేదా ప్రమాణాలు లేదా మార్గదర్శకాలు అని అర్థము.". 1934లోని 30వ కేంద్ర చట్టము. 1884లోని 4వ కేంద్ర చట్టము.

(iii) ఖండము (సి) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(సి-1): "అగ్నిమాపక సేవల డైరెక్టరు" అనగా అగ్నిమాపక సేవల నిర్వహణ మరియు అమలుకు సంబంధించిన సాంకేతిక, పరిపాలనా మరియు శాఖకు సంబంధించిన ఇతర విషయాలలో డైరెక్టరు జనరల్‌కు సహాయం చేయడానికి నియమించబడిన అధికారి అని అర్థము.".

(iv) ఖండము (డి) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(డి-1) "అగ్నిప్రమాద నివారణ మరియు ప్రాణ రక్షణ భద్రత చర్యలు" అనగా అగ్నిప్రమాద నిరోధ, నియంత్రణ మరియు చల్లార్చుటకు భారత జాతీయ భవన నిర్మాణ సంహితను పురస్కరించుకొని అవసరమైన మరియు ఇందు గురించి చేసిన నియమాలలో విహితపరచబడిన విధంగా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ప్రాణ రక్షణ భద్రత మరియు ఆస్తికి భద్రతను కల్పించునట్టి చర్యలు అని అర్థము.".

(v) ఖండము (హెచ్)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(హెచ్) "ఎత్తైన భవనం" అనగా అగ్నిప్రమాద నివారణ మరియు ప్రాణ రక్షణ భద్రతా చర్యలకు లోబడి ఆయా సమయములందు సవరించబడిన విధంగా ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ నియమాలు, 2017లో నిర్వచించబడినట్లుగా ఉన్న భవనము అని అర్థము.".

(vi) ఖండము (ఒ) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(ఒ-1) "అర్హతగల ఏజెన్సీ" అనగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి అగ్నిమాపక/సివిల్/మెకానికల్ ఇంజనీరింగ్/సాంకేతిక విజ్ఞానము, పారిశ్రామిక భద్రత, విపత్తు నిర్వహణ లేదా రసాయనశాస్త్ర రంగములలో సాంకేతిక ప్రత్యేకత కలిగివున్న మరియు అగ్నిమాపక భద్రత రంగంలో తగినంత విషయ పరిజ్ఞానం మరియు నైపుణ్యములను కలిగివున్న వ్యక్తి లేదా వ్యక్తుల సమూహము అని అర్థము.".

3-ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

3. ప్రధాన చట్టములోని 3వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"3-ఏ. అగ్నిప్రమాదం కారణంగా సంభవించేది కాకుండా, ఏదేని విపత్తులో సహాయం చేసే అన్ని అగ్నిమాపక సేవలను అత్యవసర సేవలుగా పరిగణించబడవలెను.

అయితే, అత్యవసర సేవ అగ్నిమాపకానికి మాత్రమే సంబంధించినది కానట్లయితే, ప్రాధికార సంస్థ యొక్క ఇన్‌ఛార్జ్ సేవా సభ్యుని నిర్ణయాలు మరియు ఆదేశాలు అమలులో ఉండవలెను.".

5-ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

4. ప్రధాన చట్టములోని 5వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"5-ఏ. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ యొక్క అధికారాలు, విధులు మరియు కృత్యములు:-

(ఎ) రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టరు జనరల్, రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ మరియు నియంత్రణకు లోబడి ఉండవలెను. అగ్నిమాపక భద్రత మరియు అగ్ని ప్రమాదాల నివారణ యొక్క అన్ని విషయాలను, విపత్తు ప్రతిస్పందన, అగ్నిప్రమాద నివారణ మరియు రక్షణ పరికరాలు, యంత్రాలు మరియు ఉపకరణాలు, శిక్షణ, వ్యక్తుల పరిశీలన, పరస్పర సంబంధాల సంఘటనలు, విధుల పంపిణీ, చట్టాల అధ్యయనము, ప్రొసీడింగుల ఆదేశాలు మరియు పద్ధతులు మరియు కార్యనిర్వాహక వివరాల యొక్క అన్ని విషయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ తన ఆధీనంలో ఉన్న సేవా సభ్యులు మరియు ఉద్యోగుల యొక్క విధుల నిర్వహణ మరియు క్రమశిక్షణను నిర్వహించుటకు ఆదేశించును మరియు నియంత్రించును.

(బి) ఖండము (ఎ) యొక్క నిబంధనకు భంగం కలుగకుండా రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టరు జనరల్ శాఖాధిపతిగా వ్యవహరించవలెను, మరియు,-

(i) రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవలు మరియు అగ్నిప్రమాద నివారణ మరియు ప్రాణ రక్షణ భద్రతా చర్యల అభివృద్ధికి సంబంధించి విధానాలను రూపొందించవలెను మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదము తరువాత వాటిని అమలుచేయుటకు చర్యలను తీసుకోవలెను.

(ii) అగ్నిమాపక సేవల ప్రభావవంతమైన పనితీరు కొరకు అగ్నిమాపక మరియు రక్షణ పరికరాలు, అగ్నిమాపక ఆస్తి మరియు అగ్నిమాపక మరియు రక్షణ సిబ్బందిని నియతకాలిక సమీక్షకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రణాళికలు మరియు ప్రతిపాదనలను తయారుచేసి సమర్పించవలెను.

5. ప్రధాన చట్టములోని 13వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 13వ పరిచ్ఛేదమును ఉంచుట.

"13.(1) తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రము జారీ :- క్రింద పేర్కొనబడిన భవనమును నిర్మించుటకు ప్రతిపాదించే ఎవరేని వ్యక్తి లేదా సంస్థ (భారత జాతీయ భవన నిర్మాణ సంహితలో వర్గీకరించిన విధముగా) విహితపరచబడునట్టి అట్టి ఫీజుతోపాటు తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రము కొరకు దరఖాస్తు చేయవలెను:

(ఎ) 2వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్) క్రింద నిర్వచించిన విధముగా అన్ని ఎత్తైన భవనములు;

(బి) అన్ని విద్యా, సంస్థాగత, ప్రజాసముదాయాలు, పారిశ్రామిక మరియు ప్రమాదకర భవనములు;

(సి) ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అంతస్థులలో 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ నిర్మాణ విస్తీర్ణము గల అపార్టుమెంటు భవనాలు మరియు మిశ్రమ నివాసాలు కానట్టి వ్యాపార, వాణిజ్య, నిల్వ, నివాసము కొరకు ప్రత్యేక భవనాలు;

(డి) ఏదేని అంతస్థుపై 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణములో అనుబంధ ప్రజాసముదాయ భవనములు;

(ఇ) రెండు లేదా అంతకుమించి బేస్‌మెంట్లు లేదా 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణము కలిగిన ఒక బేస్‌మెంట్ కలిగిన అన్ని నివాస భవనాలు;

(ఎఫ్) పై (ఎ) నుండి (ఇ) వరకు గల ఖండముల లోనివి కాకుండా నివాసాల యజమాని/నివాసితుడు/ప్రభుత్వ ఏజెన్సీల యొక్క ప్రత్యేక అభ్యర్థనలు.

(2) డైరెక్టర్ జనరల్ లేదా ఈ విషయమునకు సంబంధించి ప్రభుత్వముచేత ప్రాధికారమీయబడిన ఎవరేని సేవా సభ్యుడు, అట్టి దరఖాస్తు అందిన ఇరవై ఒక్క **(21)** రోజుల లోపల ఆయా సమయములలో సవరించిన విధంగా భారత జాతీయ భవన నిర్మాణ సంహితలో నిర్దేశించిన విధంగా విహితపరచబడిన అగ్నిప్రమాద నివారణ మరియు ప్రాణ రక్షణ భద్రతా చర్యల గురించి లేదా సంబంధిత జాతీయ/అంతర్జాతీయ సంహితలోని ఆచరణలు మరియు ఆయా సమయములందు సవరించిన విధంగా ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ నియమాల ప్రకారం ఎత్తులు మరియు సెట్ బ్యాక్‌లను స్థిరపరుస్తూ సేవా సభ్యులచే పరిశీలించి అవసరమని భావించబడునట్టి షరతులతో తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రమును జారీచేయవలెను మరియు ఏదేని లోపమున్నట్లయితే కారణములను వ్రాతపూర్వకముగా రికార్డు చేసి దానిని వెనక్కి పంపవలెను.

(3) అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రము జారీ: నిర్మాణమును పూర్తిచేసి మరియు ఉప-పరిచ్ఛేదము **(1)** యొక్క నిబంధనల క్రింద జారీచేయబడిన తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రమును పాటిస్తూ అగ్నిమాపక భద్రతా ప్రతిష్ఠాపనలు చేసిన తరువాత, భవన నిర్మాత/నివాసితుడు, డైరెక్టర్ జనరల్ లేదా ఈ విషయమునకు సంబంధించి ప్రభుత్వము చేత ప్రాధికారమీయబడిన ఎవరేని సేవా సభ్యుని నుండి విహితపరచబడునట్టి అట్టి ఫీజుతో అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రము కొరకు దరఖాస్తు చేయవలెను. అట్టి దరఖాస్తు అందిన ముప్పై **(30)** రోజులలోపు సేవా సభ్యుడు పరిశీలించి, తనిఖీచేసి మరియు అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రమును జారీచేయవలెను.

(4) అగ్నిమాపక భద్రతా పునరుద్ధరణ ధ్రువపత్రము జారీ: ఉప-పరిచ్ఛేదము (3) క్రింద జారీ చేయబడిన అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రమును ఆయా సమయములందు విహితపరచబడునట్టి అట్టి ఫీజుతోపాటు ప్రభుత్వముచే అధిసూచింపబడిన విధంగా నియత కాలములో నవీకరించబడవలెను.

(5) నిర్మాణానికి ముందు భవన నిర్మాణ అనుమతిని మరియు ప్రస్తుతము అమలులోవున్న సంబంధిత శాసనము క్రింద నిర్మాణము చేసిన తరువాత భవన స్వాధీనత ధ్రువపత్రమును ఆమోదించు ప్రాధికార సంస్థ లేదా సమర్థ అధికారి, ఉప-పరిచ్ఛేదము (2)

క్రింద జారీచేయబడిన తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రము మరియు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద జారీ చేయబడిన అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రమును అవసరమైనచోట అట్టి ధ్రువపత్రములను వరుసగా సమర్పించిననే తప్ప అట్టి ఆమోదమును తెలుపరాదు.

(6) ఈ చట్టము అమలులోనికి వచ్చిన తేదీ నాటికి లేదా అంతకు పూర్వము, నిర్మాణము పూర్తయిన లేదా అట్టి తేదీ నాటికి నిర్మాణము జరుగుతున్న భవనములు లేదా వాటిలో భాగములకు తగిన అగ్నిమాపక నిరోధక మరియు ప్రాణ రక్షణ చర్యలను ప్రభుత్వము అధికారిక గెజిట్‌లో అధిసూచన ద్వారా విహితపరచవచ్చును.

(7) తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రము మరియు అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రము యొక్క షరతులను ఉల్లంఘించిన ఏ వ్యక్తియైనను ఈ చట్టము యొక్క నిబంధనల క్రింద చర్యలు తీసుకొనుటకు పాత్రుడగును.

6. ప్రధాన చట్టములోని 16, 17 మరియు 18 పరిచ్ఛేదములను వదిలివేయవలెను. 16, 17 మరియు 18వ పరిచ్ఛేదములను వదలివేయుట.

7. ప్రధాన చట్టములోని 19వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 19వ పరిచ్ఛేదమును ఉంచుట.

"19.(1) భారత జాతీయ భవన నిర్మాణ సంహితలు, భవన నిర్మాణ బైలాస్ ఏదేని ఇతర చట్టము లేదా బైలాకు భంగం కలగకుండా, నిబంధనలు లేదా అందులోని భాగం ద్వారా వర్గీకరించబడిన భవనమునకు యజమాని లేదా నివాసి వ్యక్తిగతంగా లేదా సంయుక్తంగా బాధ్యత వహించి అందులో అగ్నిప్రమాద నివారణ మరియు ప్రాణ రక్షణ భద్రతా చర్యలను కల్పించవలెను.".

అయితే, యజమాని లేదా సందర్భానుసారం నివాసితుడు,-

(i) 2 (బి2) పరిచ్ఛేదములో నిబంధించిన విధంగా కనీస అగ్నిమాపక మరియు ప్రాణ రక్షణ భద్రతా పరికరాలను ఏర్పాటు చేయవలెను.

(ii) 2 (బి2) పరిచ్ఛేదము ప్రకారం, అన్ని సమయములలో అగ్నిప్రమాద నివారణ మరియు భద్రతా చర్యలను పనిచేసే స్థితిలో ప్రాణ రక్షణ భద్రతా చర్యలను నిర్వహించవలెను.

(2) తత్సమయమున అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని ప్రాధికార సంస్థ భవన స్వాధీన ధ్రువీకరణ పత్రం జారీ చేయడానికి ప్రాధికారమీయరాదు ఉప-పరిచ్ఛేదము (1)లో ఇవ్వబడిన నిబంధనను యజమాని లేదా నివాసి వ్యక్తిగతంగా కాని లేదా సంయుక్తంగా పాటించారని సంతృప్తిచెందిననే తప్ప, భవన స్వాధీన ధ్రువీకరణ పత్రం జారీ చేయవలెను.

(3) ఈ చట్టము క్రింద రూపొందించిన నియమములో పేర్కొన్న అర్హతకలిగిన ఏజెన్సీలు, కానట్టి ఏ వ్యక్తియైనను, ఏదైనా స్థలం లేదా భవనం లేదా దానిలోని భాగంలో అగ్నిప్రమాద నివారణ మరియు ప్రాణ రక్షణ భద్రతా చర్యలను అందించడం లేదా కొనసాగించవలసిన అవసరమున్న అగ్ని ప్రమాదానికి సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించునట్టి పనిని చేపట్టరాదు. ఒక వేళ అర్హత కలిగిన ఏజెన్సీ సమర్పించిన ధ్రువీకరణ పత్రం తప్పుడు/అక్రమము అని కనుగొనినట్లయితే రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల డైరెక్టరు జనరలు లేదా అతనిచే అధికారం పొందిన అధికారి, వారి యొక్క ధ్రువీకరణ పత్రమును రద్దు చేసి మరియు అమలులో ఉన్న చట్టము ప్రకారం సంబంధిత వ్యక్తులపై నేరాభియోగమును మోపి చర్యను ప్రారంభించును.

21-ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

8. ప్రధాన చట్టములోని 21వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,-

"21-ఏ. భవనం యొక్క అగ్నిప్రమాద భద్రతా సూపర్‌వైజర్ నియామకం మరియు కృత్యములు:

భవనములు లేదా ప్రాంగణాలలో పటిష్టమైన అగ్నిప్రమాద నివారణ చర్యలు మరియు ఇందు గురించి ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ద్వారా పేర్కొన్న విధంగా భవనాలు లేదా ప్రాంగణాలలో అగ్నిప్రమాద నివారణ మరియు ప్రాణరక్షణ భద్రతా చర్యలను చేపట్టడానికి ప్రతి యజమాని మరియు నివాసితుడు లేదా నివాసితులు వ్యక్తిగతంగా లేదా సంయుక్తంగా ఆయా సమయములందు ప్రభుత్వంచే విహితపరచిన విధంగా అట్టి అర్హతలు కలిగి ఉన్న భవన అగ్నిప్రమాద భద్రతా సూపర్‌వైజర్‌ను నియమించవలెను.".

26వ పరిచ్ఛేదమును ఉంచుట.

9. ప్రధాన చట్టములోని 26వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"26. విధులు మొదలైనవి అతిక్రమించినందుకు పెనాల్టీ :

ఈ చట్టములోని నిబంధనల ప్రకారం తీసుకోబడునట్టి ఏదేని చర్యతో సంబంధం లేకుండా ఎవరేని సేవా సభ్యుడు-

(1) ఈ చట్టములోని ఏదేని నిబంధన లేదా దాని క్రింద రూపొందించబడిన ఏదేని నియమము లేదా ఉత్తరువును బుద్ధిపూర్వకంగా ఉల్లంఘించినందుకు లేదా విధులను ఉల్లంఘించినాడని దోషిగా కనుగొనినట్లయితే; లేదా

(2) పిరికితనంతో దోషిగా కనుగొనినట్లయితే; లేదా

(3) అనుమతి లేకుండా లేదా పదిహేను(15) రోజులు లేదా అంతకంటే ఎక్కువగా ముందస్తు సమాచారం ఇవ్వకుండా కార్యాలయ విధుల నుండి వెళ్ళిపోవడం లేదా గైరుహాజరు కావడం; లేదా

(4) సెలవులో ఉండి, అట్టి సెలవు ముగిసిన తరువాత, సహేతుకమైన కారణం లేకుండా తనకు తానుగా విధి నిర్వహణకు హాజరు కాకుండా గైరుహాజరులో ఉన్నప్పుడు; లేదా

(5) ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (ప్రవర్తన) నియమములు, 1964లోని నిబంధనకు విరుద్ధంగా ఏదేని ఇతర ఉద్యోగము లేదా పదవి లేదా తానే వ్యాపారంలో నిమగ్నమయినట్లయితే అట్టి సభ్యునికి మూడు(3) నెలల వరకు పొడిగించబడే కారాగార శిక్ష లేదా మూడు(3) నెలల వేతనానికి మించని మొత్తానికి విస్తరింపబడే జరిమానా లేదా రెండింటితోనూ శిక్షించబడవలెను.".

10. ప్రధాన చట్టములోని 27వ పరిచ్ఛేదములో "ఐదు వందలు" అను పదములకు బదులుగా "పదివేలు" అను పదములను ఉంచవలెను. 27వ పరిచ్ఛేదమునకు సవరణ.

11. ప్రధాన చట్టములోని 28వ పరిచ్ఛేదములో "ఐదు వందలు" అను పదములకు బదులుగా "పదివేలు" అను పదములను ఉంచవలెను. 28వ పరిచ్ఛేదమునకు సవరణ.

12. ప్రధాన చట్టములోని 29వ పరిచ్ఛేదములో "ఐదు వందలు" అను పదములకు బదులుగా "పదివేలు" అను పదములను ఉంచవలెను. 29వ పరిచ్ఛేదమునకు సవరణ.

13. ప్రధాన చట్టములోని 31వ పరిచ్ఛేదములోని వినాయింపులో "రోజుకు వంద రూపాయలు" అను పదములకు బదులుగా "రోజుకు వెయ్యి రూపాయలు" అను పదములను ఉంచవలెను. 31వ పరిచ్ఛేదమునకు సవరణ.

14. ప్రధాన చట్టములోని 37వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,- 37-ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

"37-ఏ. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవలను సాంకేతిక సేవగా ప్రకటించడం :

ప్రస్తుతం అమలులో ఉన్న ఈ అంశంపై ఏదేని ఇతర శాసనములోని నిబంధనలకు భంగం కలుగకుండా, రాష్ట్ర ప్రభుత్వం, అధికారిక గెజెట్‌లో అధిసూచన ద్వారా రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవలను సాంకేతిక సేవలుగా ప్రకటించవచ్చును.".

15. ప్రధాన చట్టములోని "లైసెన్స్/లైసెన్స్" అను పదములు ఎక్కడ వచ్చినను "అగ్నిమాపక భద్రత ధ్రువపత్రము" అను పదములను ఉంచవలెను. ఇతర పదబంధములకు బదులుగా కొన్ని పదబంధములను ఉంచుట

16. (1) ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా(సవరణ) అధ్యాదేశము, 2025 ఇందుమూలముగా రద్దు చేయబడినది. రద్దు మరియు మినహాయింపులు. 2025లోని 9వ అధ్యాదేశము రద్దు.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ప్రస్తుతము ఉన్న ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా చట్టము, 1999, 26 సంవత్సరాలకు పైగా అమలులో ఉన్నది. గడచిన ఈ కాలావధిలో అగ్నిమాపక సేవల అధికారుల యొక్క పాత్రలు, బాధ్యతలు మరియు న్యాయబద్ధమైన విధులలో నిర్వహణాపరముగా మరియు పరిపాలనాపరముగా రెండింటిలోనూ ప్రముఖమైన మార్పులు చోటు చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా, శీఘ్ర పట్టణీకరణ మరియు ఆధునిక సాంకేతిక విధానాలను అవలంభించడము వలన, చట్టానికి సవరణ అత్యావశ్యకమైనది.

అగ్నిమాపక భద్రతా ధ్రువీకరణ పత్రాల జారీకోసము ప్రస్తుతము చట్టములో నిబంధన కల్పించలేదు. భారత ప్రభుత్వ అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క రాష్ట్ర అగ్నిమాపక మరియు అత్యవసర సేవ-2019 నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిన నమూనా బిల్లు ప్రకారము, నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసి) లేదా లైసెన్స్‌ల స్థానములో దేశవ్యాప్తముగా అగ్నిమాపక భద్రతా ధ్రువీకరణ పత్రాలు జారీ చేయబడ్డాయి. జాతీయ ప్రమాణాలతో ఏకరూపకత మరియు సమరేఖలోనికి తీసుకురావడానికి, ప్రస్తుతమున్న పదజాలము అంటే నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసి) లేదా లైసెన్స్‌లకు బదులుగా "అగ్నిమాపక భద్రతా ధ్రువీకరణ పత్రము"ను ఉంచాలని ప్రస్తుతము ప్రతిపాదించడమైనది.

ప్రస్తుతమున్న చట్టము, భారత ప్రభుత్వంచే జారీచేయబడిన భారత ప్రభుత్వ, ఆంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క రాష్ట్ర అగ్నిమాపక మరియు అత్యవసర సేవ-1958 నిర్వహణ కోసము ఏర్పాటు చేయబడిన నమూనా బిల్లుపై ఆధారపడి ఉన్నది. అయితే, భారత ప్రభుత్వము, భారత ప్రభుత్వ ఆంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క రాష్ట్ర అగ్నిమాపక మరియు అత్యవసర సేవ-2019 నిర్వహణ కోసము ఏర్పాటు చేయబడిన సవరించిన నమూనా బిల్లును జారీచేసినది, ఇది కొత్త నమూనాకు అనుగుణముగా రాష్ట్రాలు ఈ చట్టాన్ని అవలంభించి, వారి యొక్క నిర్దిష్టమైన అవసరాలు మరియు పరిస్థితులకు సర్దుబాటు చేసుకోవాలని సిఫార్సు చేసినది. అమలుకోసము రాష్ట్రాలకు సహాయాన్ని అందిస్తూ మరియు సంస్కరణలు ప్రోత్సహించే ఉద్దేశ్యముతో స్వీకరణ స్థితికి సంబంధించి భారత ప్రభుత్వము రాష్ట్రాలతో క్రియాశీలకంగా సంప్రదింపులు జరుపుతున్నది.

సులభతర వ్యాపార నిర్వహణలో (ఇఒడిబి) భారతదేశంలో అత్యుత్తమంగా నిర్వహిస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా గుర్తించబడుతున్నది. ప్రస్తుతము కొనసాగుతున్న సంస్కరణలలో భాగముగా వేగవంతమైన వ్యాపారమనే (ఎస్ఒడిబి) కొత్త చర్యను ప్రోత్సహించడమైనది. దీనితో సమరేఖలోనికి తీసుకురావడానికి, ప్రక్రియను క్రమబద్ధం చేయడానికి, సకాలములో సేవలు అందించడం మరియు వినియోగదారులకు అనుకూలమైన నిబంధనల ద్వారా సందిగ్ధతను తగ్గించడం, ఈ చట్టానికి ప్రతిపాదించిన సవరణ ఉద్దేశమైనది.

ప్రస్తుతమున్న చట్టము క్రింద విహితపరచబడిన పెనాల్టీలు కాలం చెల్లినవి మరియు నామమాత్రమైనవిగా ఉండి 25 సంవత్సరాలకు పైగా మార్పు లేకుండా ఉన్నవి. అట్టి ఉదారత ప్రజా భద్రతను పాటించకపోవడం మరియు నిర్లక్ష్యమునకు దారితీస్తుంది ద్రవ్యోల్బణము మరియు పెరుగుతున్న ధరలను పరిగణనలోనికి తీసుకుంటూ, నివారించడానికి మరియు కఠినంగా పాటించే విధంగా చేయుడానికి భారత ప్రభుత్వ ఆంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క రాష్ట్ర అగ్నిమాపక మరియు అత్యవసర సేవ-2019 నిర్వహణ కోసము ఏర్పాటు చేయబడిన నమూనా బిల్లుకు అనుగుణముగా పెనాల్టీలను పెంచవలసిన అవసరమున్నది.

ఎత్తైన భవనముల యొక్క నిర్వచనము జాతీయ భవన నిర్మాణ సంహిత (ఎన్‌బిసి) మరియు స్థానిక చట్టాల మధ్య భిన్నంగా ఉండి, శాఖల మధ్య గందరగోళానికి దారితీస్తున్నది. ఈ పరస్పర వైరుధ్యాన్ని తొలగించడానికి స్థానిక పురపాలక చట్టాలలో పొందుపర్చిన నిర్వచనాన్ని అవలంభించడమవుతుంది. అదనంగా, భూమి ధరలు పెరగడము చేత, పట్టణాభివృద్ధి దిగువ స్థాయి నుండి పైకి చేరుకుంటున్నది. అందుచేత ఎత్తైన భవన నిర్మాణాలను పునఃనిర్వచించాల్సిన అవసరం ఉంది. మరియు పెరుగుతున్న పట్టణీకరణ మరియు పారిశ్రామికీకరణ అవసరాలను తీర్చడానికి సహసంబంధ భద్రత యంత్రాంగాలను ఆధునీకరించవలసి ఉన్నది.

రాజధాని నగరము అమరావతిలో ఎత్తైన మరియు అత్యంత ఎత్తైన భవన నిర్మాణాలలో నిర్మాణాత్మక భద్రతను చేకూర్చడానికి ఆధునిక మరియు అభివృద్ధి చెందిన అగ్నిప్రమాద రక్షణ సాంకేతికతలను తప్పకుండా అమలు చేయాలి. ప్రస్తుత చట్టము సాంప్రదాయ అగ్నిప్రమాద రక్షణ పద్ధతులపై కేంద్రీకరిస్తుంది మరియు సాంకేతికతలకు స్థానం కల్పించడానికి స్థాయిని పెంచవలసిన అవసరమున్నది. అంతేకాకుండా జాతీయ భవన నిర్మాణ సంహిత (ఎన్‌బిసి) 2005ను, జాతీయ భవన నిర్మాణ సంహిత (ఎన్‌బిసి) 2016గా సవరించడమైనది మరియు అగ్నిమాపక ప్రమాదాలను నివారించుట మరియు అగ్నిప్రమాద రక్షణ సమకాలీన సవాళ్లను పరిష్కరించడానికి జాతీయ భవన నిర్మాణ సంహిత (ఎన్‌బిసి) 2025ను ప్రస్తుతము అభివృద్ధి చేస్తున్నారు. భవన మరియు అగ్నిప్రమాద భద్రతా ప్రమాణాలు రూపొందించి రమారమి పది సంవత్సరాలు అయినందున, ఈ అభివృద్ధి చేయబడిన చర్యలను అవలంభించడానికి, 26 సంవత్సరాల తరువాత చట్టాన్ని తాజాపరచవలసిన అవసరము ఉన్నది.

అన్ని సమయాలలో భద్రత కల్పించడానికి మరియు ప్రాణ మరియు ఆస్తులను రక్షించుటకు అగ్నిమాపక బలగాల నమూనా బిల్లుకు అనుగుణముగా అగ్నిమాపక భద్రత సూపర్‌వైజర్ నియామకాన్ని ప్రతిపాదించడమైనది. ఇతడు అగ్నిమాపక భద్రత స్థాపనల యొక్క నిర్వహణను మరియు నాణ్యత నియంత్రణ రెండింటిని కల్పించే విధంగా చేయును తద్వారా సంభవించే ప్రాణ మరియు ఆస్తి నష్టాలను తగ్గిస్తున్నది.

పై పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రము యొక్క ప్రస్తుత పరిస్థితులు మరియు ఉత్పన్నమయ్యే అవసరాలను పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా చట్టము, 1999ను సవరించాల్సిన అవసరము ఉన్నది.

తదనుసారముగా, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా చట్టము, 1999ను తగురీతిగా సవరించవలెనని నిర్ణయించినది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి మరియు సమావేశములో లేనందున మరియు పై నిబంధనలను తక్షణమే అమలు చేయాలని నిర్ణయించి, గవర్నరు 2025, నవంబర్ 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా (సవరణ) అధ్యాదేశము, 2025ను జారీ చేశారు మరియు ఇది (2025లోని 9వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) 2025, డిసెంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెట్ యొక్క అసాధారణ, భాగము IV-బీ నందు తెలుగు మరియు ఆంగ్లములో ప్రచురించబడినది.

ఈ బిల్లు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టబడి పై నిర్ణయమును అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

**వంగలపూడి అనిత,**
హోం మరియు
విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 2(iv), 5(1),(3),(4),(6), 7(3), 8 మరియు 14లలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీ చేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

**వంగలపూడి అనిత,**
హోం మరియు
విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవా (సవరణ) బిల్లు, 2026ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వంగలపూడి అనిత,
హోం మరియు
విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.

**ప్రసన్న కుమార్ సూర్యదేవర**
ప్రధాన కార్యదర్శి, శాసన వ్యవస్థ.